**రేఖా సంఖ్య. 1067/ఇ/2016/ తేది 6-10-2016** రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం
అనకాపల్లి

## విశాఖపట్నం జిల్లా అనకాపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగావున్న చౌకధరల దుఖాణ డీలర్ల నియామకము కొరకు ప్రకటన

(జి.ఓ.యం.ఎస్.నెం.**4,** తేది **19-2-2011**, జి.ఓ.యం.ఎస్.నెం.**12,** తేది **6-3-2012** మరియు జి.ఓ.యం.ఎస్.నెం.**10,** తేది **28-5-2014** వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాలు (సి.ఎస్-**1)** డిపార్ట్ మెంట్ ప్రకారం)

***

**విశాఖపట్నం జిల్లా అనకాపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలో ఈక్రింద తెలిపిన గ్రామములలో మరియు మున్సిపాలిటీలలో ఖాళీగావున్న చౌకధరల దుఖాణములకు డీలర్ల నియామకము కొరకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులనుండి 07.10.2016 నుండి 29 .10.2016 వరకు మీ సేవ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి.**

| క్రమ సంఖ్య | మండలం పేరు | గ్రామం/ఏరియా పేరు /వార్డు నెంబర్ | ఖాళీగా వున్న చౌకధరల దుఖాణము నెంబర్ | గ్రామ పంచాయతి/ మున్సిపాలిటీ పేరు | కేటాయించిన రిజర్వేషన్ |
|---|---|---|---|---|---|
| 1 | చోడవరం | గవరవరం | 41 | గవరవరం | ఓ.సి. |
| 2 | దేవరపల్లి | నాగయ్యపేట | 7 | నాగయ్యపేట | బి.సి. |
| 3 | | వెంకటరాజుపురం | 15 | వెంకటరాజుపురం | బి.సి. |
| 4 | ఎలమంచిలి | రేగుపాలెం | 23 | రేగుపాలెం | బి.సి. |
| 5 | | తురంగలపాలెం | 27 | తురంగలపాలెం | బి.సి. |
| 6 | | కొక్కిరపల్లి | 28 | ఎలమంచిలి మున్సిపాలిటీ | బి.సి. |
| 7 | | రామారాయుడుపాలెం/ వార్డ్ 1 | 31 | ఎలమంచిలి మున్సిపాలిటీ | బి.సి. |
| 8 | | పెదపల్లి 2 | 34 | ఎలమంచిలి మున్సిపాలిటీ | ఓ.సి. |
| 9 | కె.కోటపాడు | గరుగుబిల్లి | 40 | చౌడువాడ | ఓ.సి. |
| 10 | మునగపాక | గణపర్తి | 29 | గణపర్తి | బి.సి. |
| 11 | రాంబిల్లి | దిమిలి 2 | 02 | దిమిలి | ఓ.సి. |
| 12 | | రాంబిల్లి 1 | 27 | రాంబిల్లి | ఓ.సి. |
| 13 | | పెదకలవలాపల్లి | 34 | పెదకలవలాపల్లి | ఓ.సి. |
| 14 | | రాంబిల్లి 2 | 43 | రాంబిల్లి | ఓ.సి. |
| 15 | మాడుగుల | వంటర్లపాలెం | 18 | వంటర్లపాలెం | ఓ.సి. |
| 16 | అచ్చుతాపురం | దుప్పితూరు 1 | 1 | దుప్పితూరు | ఎస్.సి. |
| 17 | | బంగారయ్యపాలెం | 25 | చీమలాపల్లి | ఓ.సి. |
| 18 | | నడింపల్లి | 31 | నునపర్తి | బి.సి. |
| 19 | | ఉద్దపాలెం | 42 | చిప్పాడ | బి.సి. |

కనీస విద్యార్హతలు : ధరఖాస్తుదారుడు నోటిఫికేషన్ తేది నాటికీ ( **07.10.2016**) 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను.

వయోపరిమితి : ధరఖాస్తుదారునకు దరఖాస్తు చేసిన నాటికి **18** సంవత్సరములు పూర్తిచేసి **40** సంవత్సరములు మించి ఉండరాదు.

నివాస ప్రతిపత్తి : గ్రామీణ ప్రాంత చౌకధరల దుఖానములకు దరఖాస్తు చేయు అభ్యర్ధులు ప్రకటించిన చౌకదుఖాణము ప్రాంతం యొక్క గ్రామపంచాయతి పరిధి నివాసి అయి ఉండవలెను. మున్సిపాలిటీలో వున్న చౌకధరల దుఖానములకు దరఖాస్తు చేయు అభ్యర్ధులు సంబధిత మున్సిపాలిటీ పరిధి నివాసి అయి ఉండవలెను.

అనర్హతలు : ఈ క్రింద తెలిపిన అభ్యర్ధులు అనర్హులుగా పరిగనింపవలెను.

1) ప్రజలచే ఎన్నికైన / నామినేట్ చేయబడిన ప్రజాప్రతినిధులు ;
2) చెడు ప్రవర్తన కలిగి క్రిమినల్ కేసులు వున్నవారు గాని, నిత్యావసర వస్తువుల చట్టం, 1955 క్రింద గాని, తూనికలు కొలతలు చట్టం క్రింద గాని , మార్కెటింగ్ చట్టం క్రింద గాని , లేబర్ చట్టం క్రింద గాని లేక మరి ఏ ఇతర చట్టములక్రింద శిక్షలు అనుభవించినవారు గాని లేక అభియోగములు మోపబడి ఇంకను శిక్షలు ఖరారు కానివారు ;
3) ప్రస్తుతం ఏదేని పాఠశాల /కళాశాలల్లో రెగ్యులర్ విద్యార్ధులుగా చదువుతున్నవారు ;
4) ప్రస్తతుం ఏదేని ప్రభుత్వ /ప్రైవేటు రంగాల్లో పనిచేయుచున్న ఉద్యోగులు ;
5) ప్రభుత్వం పధకముల ద్వారా లబ్ది పొందినవారు అనగా గ్రామోద్యోగ పథకం, ఖాది మరియు గ్రామ పరిశ్రమల బోర్డు మొదలగునవి ;
6) ప్రజాపంపిణీ వ్యవస్థ అమలు / నల్లబజారు నియంత్రణ చేయు శాఖలు అనగా పౌరసరఫరాలు, రెవిన్యూ, నిఘా మరియు అమలు శాఖ, పోలీసు, తూనికలు కొలతలు, న్యాయ శాఖ, కేంద్ర ప్రభుత్వ వారి నాణ్యత నియంత్రణ విభాగం మొదలగు శాఖలలో పనిచేయుచున్న ఉద్యోగుల దగ్గరి బంధువులు మరియు పౌరసరఫరాలశాఖ నుండి లబ్ది పొందుతున్న శాఖలలో అనగా పాఠశాల విద్య, సాంఘిక సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగుతుల సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, మహిళాభివృది, శిశు సంక్షేమ శాఖ, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలు, నేషనల్ కేడేట్ కార్ప్స్ (NCC) మొదలగు శాఖలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లో పనిచేయుచున్న ఉద్యోగుల దగ్గరి బంధువులు.

## పైన తెలిపిన నిబంధనలు మేరకు అర్హత కలిగిన దరఖాస్తుదారులకు ముఖ్య సూచనలు :

1) అభ్యర్ధులు తమ దరఖాస్తులను ఎంపిక చేయబడిన మీ సేవ కేంద్రములలో మాత్రమే సమర్పించవలెను. అభ్యర్ధులు దరఖాస్తు రుసుముక్రింద రూ.275/- (రెండువందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) మీ సేవా కేంద్రమములలో చెల్లించి తగు రసీదు పొందవలెను. దరఖాస్తు రుసుము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

2) ప్రభుత్వంవారి నిబంధనలమేరకు అర్హత కలిగిన అభ్యర్ధులను మాత్రమే వ్రాతపరీక్షకు అనుమతించబడును. ఈ విషయములో నియామకపు అధికారిదే తుది నిర్ణయం.

3) **ధరఖాస్తుతో పాటుగా ఈ క్రింది పత్రములను జత చేయవలసి ఉన్నది :**

**i)** విద్యార్హత ధ్రువ పత్రం

**ii)** వయస్సు తెలేయజేయు ధ్రువపత్రం (పదవ తరగతి మార్కుల జాబిత)

**iii)** చివరగా చదివిన పాఠశాల /కళాశాల బదిలీ సర్టిఫికేట్

**iv)** కులము తెలిజేయు ధృవపత్రం (మీ సేవ కేంద్రం ద్వారా జారీ చేయబడినది)

**v)** నివాస దృవపత్రం (మీ సేవ కేంద్రం ద్వారా జారీ చేయబడినది)

**vi)** వికలాంగుల కేటగిరి క్రింద దరఖాస్తు చేయువారు కనీసం **40** శాతం పైబడి అంగవైకల్యం కలిగిఉండి "సదరం" వారు జారీ చేసిన అంగవైకల్యం దృవపత్రం జతచేయవలెను.

vii) **ధరవాస్తుదారుడు తన పేరున రూ.**25000/-**లు (అక్షరములా ఇరవై ఇదు వేల రూపాయలు) తన పేరున బ్యాంకు ఎకౌంటు నందు కలిగి ఉండవలెను మరియు సదరు రూ.**25000/-**లు దరఖాస్తు దారుని బ్యాంకు ఎకౌంటులో వున్న బ్యాంకు పుస్తకం జెరాక్స్ నఖలుని సమర్పించవలెను.**

4) **నిబంధనలు మేరకు అర్హత పొందిన దరఖాస్తుదారులు వ్రాత పరీక్ష మరియు మౌఖిక పరీక్షలకు నియామకపు అధికారి సూచించిన ప్రదేశం మరియు తేదీలలో హాజరు కావలసివున్నది. అభ్యర్థుల ఎంపిక పై రెండు పరీక్షలలో వారు కనబరచిన ప్రతిభ ఆధారముగా నిర్ణయించబడును.**

5) **పై ప్రకటన యందు ప్రకటించిన చౌకధరల దుఖాణముల డీలర్ల ఎంపికను నిలిపివేయుటకు లేదా రద్దు పరచుటకు లేదా శాశ్వత ఎంపికకు బదులు తాత్కాలిక ఎంపిక చేయుటకు రెవిన్యూ డివిజినల్ అధికారి, అనకాపల్లి మరియు నియామకపు అధికారికి పూర్తి అధికారం కలదు.**

**సం/- బి.పద్మావతి**
**రెవిన్యూ డివిజినల్ అధికారి, అనకాపల్లి**
**మరియ నియామకపు అధికారి**

**ఈ క్రింది అధికారుల కార్యాలయములలో నోటీసు బోర్డు లలో ప్రచురణ నిమిత్తం పంపడమైనది :**

**జిల్లా కలెక్టర్, విశాఖపట్నం**
**రెవిన్యూ డివిజినల్ అధికారి, అనకాపల్లి**
**సంబధిత తహసీల్దార్లు/సహాయ సరఫరా అధికార్లు**
**సంబంధిత మునిసిపల్ కమీషనర్లు**
**సంబంధిత గ్రామపంచాయితీల నోటీసు బోర్డు నందు**
**ప్రకటించిన రేషన్ షాపు నోటీసు బోర్డు నందు**

**ఈ ప్రకటన నకలు ఈ క్రింది తెలిపిన వారికి సమర్పించడమైనది :**

**శ్రీ జిల్లా జాయింట్ కలెక్టర్, విశాఖపట్నం వారికి**
**సంబంధిత గౌరవ పార్లమెంట్ సభ్యులకు**
**సంబంధిత గౌరవ శాసనసభ్యులకు**
**సంబంధిత గ్రామపంచాయతి సర్పంచ్ లకు**
**సంబధిత ఆహార సలహా సంఘ సభ్యులకు**
**నకలు జిల్లా పౌర సంబంధాల అధికారి, విశాఖపట్నం వారికి అన్ని ప్రముఖ దినపత్రికలలో ప్రచురణ నిమిత్తం.**